https://epaper.manasamajam.com Contact No. 9989788438, 9505285656

# మన సమాజం

తెలుగు డిజిటల్ దిన పత్రిక

Truth towards the Society

చైర్మెన్ : పార్వతి సురేష్ కుమార్ | ఎడిటర్ : పార్వతి రాజేష్ కుమార్

సంపుటి : 02 సంచిక : 79 శనివారం 25-07-2026 పేజీలు : 4

రిపోర్టర్స్ కావలెను

మన సమాజం
Truth towards the Society

మన సమాజం తెలుగు డిజిటల్ దినపత్రికలో
నిఖార్సైన జర్నలిస్టుగా నిలబడాలనుకుంటున్నారా?
అన్ని తరహా వార్తలు, కథనాలు ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలని కోరుకుంటున్నారా?
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, మండలాలల్లో పనిచేసేందుకు విలేఖరులు కావలెను...
మీ కలాలకు పదును పెట్టండి.

సంప్రదించవలసిన నెంబర్లు
9989788438, 9505485656.

## ద్రగ్స్‌తో రెండోసారి పట్టుబడితే జైలుకే..!

**విద్యాసంస్థల్లో మత్తు ఆనవాళ్లు ఉండొద్దు.. డ్రగ్స్ దొరికితే యాజమాన్యాలదే బాధ్యత**

**కఠిన చట్టం కోసం అధ్యయనం చేయండి.. సిగ్నల్స్ ఫ్రీ ప్రయాణం కోసం కసరత్తు**

**ఔటర్ ప్రమాదాలపై నిరంతర నిఘా.. డ్రగ్స్, ట్రాఫిక్‌పై సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం**

**హైదరాబాద్, జూలై 24 :**
విద్యాలయాల్లో మత్తుమందుల ఆనవాళ్లు లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. డ్రగ్స్ విషయంలో మరింత కఠినంగా వ్యవహరించడానికి అవసరమైన చట్టాన్ని రూపొందించడానికి అధ్యయనం చేయాలని చెప్పారు. ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు భద్రత, డ్రగ్స్ అంశాలపై శుక్రవారం ఆయన ఉన్నతాధికారులతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యా సంస్థల్లో డ్రగ్స్ నియంత్రణకు కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. ఆవరణలో మత్తుమందులు ప్రవేశిస్తే యాజమాన్యాన్ని నేరుగా బాధ్యులను చేయాలని చెప్పారు. క్యాంపస్ బయట మత్తుమందులు తీసుకున్నా వారి కదలికలు, ప్రవర్తనను గుర్తించి చర్యలు తీసుకునే వ్యవస్థను విద్యాసంస్థలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థి అసహజ ప్రవర్తనను మొదట విద్యాసంస్థ భద్రతా కమిటీలే గుర్తించాలని స్పష్టం చేశారు. డ్రగ్స్ సమాచారాన్ని అందించేందుకు ప్రతి



విద్యా సంస్థ ఆవరణలో టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలని చెప్పారు. మత్తుమందులకు అలవాటు పడిన విద్యార్థిని గుర్తించడం, మాన్పించడం, మాట వినకపోతే శిక్షించడం ఇలా మూడు దశలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. డ్రగ్స్ తీసుకుని పట్టుబడిన వారిని డీ అడిక్షన్ సెంటర్‌కు తరలిస్తున్నారని,

మిగతా 2లో...

## నీట్ అంశంపై కేంద్రంతో సీజేపీ చర్చలు

**మూడు ప్రధాన డిమాండ్లు వినిపించిన ప్రతినిధులు**

**ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై సమయం కోరినట్లు వెల్లడి**

**శనివారం మరో విడత చర్చలు జరగనున్నట్లు ప్రకటన**



2

## పిల్లలే ఆస్తి..

**ఇష్టపడి చదవాలి.. ఆడుతూపాడుతూ సాగాలి**

**ప్రభుత్వం వద్ద డబ్బులుండి కాదు..**

**మనసుండి 'తల్లికి వందనం' ఇస్తున్నాం**

**విద్యార్థులకు మార్కులు తగ్గితే లోకేశ్‌కీ తగ్గిస్తా**

**ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యలు**

**రాష్ట్రవ్యాప్తంగా 71లక్షల మంది భాగస్వామ్యం**

2



## రాజ్యసభ ముందుకు 'వందేమాతరం' బిల్లు


2

## నీట్ పేపర్ లీక్‌పై ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు: బండి సంజయ్

2

## ఎన్‌టీఏలో భారీ ప్రక్షాళన..

**47 మంది అధికారుల మంది తొలగింపు**




**న్యూఢిల్లీ, జూలై 24:**
నీట్ పేపర్ లీక్ నేపథ్యంలో కేంద్రం భారీ ప్రక్షాళన తెరతీసినట్టు తెలుస్తోంది. విద్యార్థుల దేశవ్యాప్త నిరసనల నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఎన్‌టీఏలో వివిధ స్థానాల్లోని 47 మంది కీలక వ్యక్తులను తొలగించినట్టు సమాచారం. మరికొందరిపై చర్యలు తీసుకోనున్నారు. అయితే, ఈ అధికారులు ఎవరనే వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఎన్‌టీఏ పునర్వ్యవస్థీకరణ దిశగా ఔట్‌సోర్సింగ్ విధానాలకు సమూల మార్పులు చేసేందుకు కేంద్రం నిర్ణయించినట్టు తెలుస్తోంది. లీకేజీలకు ఎలాంటి అవకాశం లేకుండా నిబంధనలు కఠినతరం చేయనున్న ట్టు సమాచారం. ఎన్‌టీఏ పనితీరును మెరుగుపరిచేందుకు ఓ ప్రత్యేక కమిటీ సూచనలు చేయనుందని కూడా తెలుస్తోంది. పేపర్ లీక్స్‌ను అరికట్టేందుకు కేంద్రం ఇప్పటికే ముసాయిదా బిల్లుకు నేటి కేబినెట్ సమావేశంలో ఆమోదం తెలిపింది. ఈ బిల్లు ప్రకారం, పేపర్ లీకేజీ దోషులకు 10 ఏళ్ల జైలు శిక్ష, రూ.10 కోట్ల వరకూ జరిమానా విధించేలా నిబంధనలు రూపొందించినట్టు తెలుస్తోంది. ఈ మేరకు పబ్లిక్ ఎగ్జామినేషన్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్ ) యాక్ట్-2024 చట్టానికి మార్పులకు కేంద్ర కేబినెట్ శుక్రవారం ఆమోదం తెలిపింది. పేపర్ లీక్స్‌కు పాల్పడే నిందితులకు శిక్ష వేసే చట్టాలు ఇప్పటికే అందుబాటులో ఉండగా, పేపర్ లీక్ ముఠాలు, గ్యాంగులను, సంస్థలను కూడా టార్గెట్ చేసేలా కేంద్రం మార్పులకు సిద్ధమైంది. ఉన్నతస్థాయి విద్యాసంస్థల్లో అడ్మిషన్ల కోసం దేశవ్యాప్త ఎంట్రన్స్ టెస్టులు నిర్వహించేందుకు కేంద్రం ఎన్‌టీఏను 2017లో స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సంస్థగా ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.

## యువతే దేశ భవిష్యత్తు: కేటీఆర్

**విద్యార్థుల ఉద్యమానికి బీఆర్ఎస్వీ సంఘీభావం**

**ఇందిరాపార్క్‌లో నిరసనలో పాల్గొన్న కేటీఆర్**

**యువశక్తిని తక్కువ అంచనా వేయొద్దని హెచ్చరిక**

**హైదరాబాద్, జూలై 24**
దేశ రాజధాని ఢిల్లీలో కొనసాగుతున్న విద్యార్థుల ఉద్యమానికి సంఘీభావంగా బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరై విద్యార్థులకు మద్దతు ప్రకటించారు. తన పుట్టినరోజు వేడుకలను రద్దు చేసుకుని నల్లచొక్కా ధరించి నిరసనలో పాల్గొన్న ఆయన, యువత ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆకాంక్షలను గౌరవించడం ప్రతి ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ యువతే దేశ భవిష్యత్తు అని స్పష్టం చేశారు. నేటి తరం ఆలోచనలు, అభిప్రాయాలు, పోరాట స్ఫూర్తిని ఎవరూ తక్కువ అంచనా వేయకూడదన్నారు. జెన్‌జెడ్ తరం సామాజిక మాధ్యమాల ద్వారా తమ స్వరాన్ని దేశవ్యాప్తంగా వినిపిస్తోందని, ప్రజాస్వామ్యంలో యువత అభిప్రాయాలకు అత్యంత ప్రాధాన్యం ఉండాలని పేర్కొన్నారు. నేపాల్‌లో యువత ఉద్యమాల ప్రభావంతో ప్రభుత్వంలో మార్పులు చోటుచేసుకున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, యువశక్తిని నిర్లక్ష్యం చేయడం ఏ ప్రభుత్వానికైనా మంచిది కాదని వ్యాఖ్యానించారు. సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన దీక్షకు ప్రధాన స్రవంతి మీడియా తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని కేటీఆర్ ఆరోపించారు. అయినప్పటికీ విద్యార్థులు సామాజిక మాధ్యమాలను వేదికగా చేసుకుని తమ సమస్యలను దేశ ప్రజలకు తెలియజేస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసనలు ప్రతి పౌరుడి హక్కు అని, వాటిని అణచివేయడం కంటే ప్రజల అభిప్రాయాలను వినడం ప్రభుత్వాల బాధ్యత అని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన తెలిపేందుకు వస్తున్న సమయంలో కాంగ్రెస్ నాయకులు తమను అడ్డుకున్నారని కేటీఆర్ ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయ విభేదాలను పక్కనబెట్టి విద్యార్థుల సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడంలో యువత పాత్ర ఎంతో కీలకమని, వారి ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అన్నారు. అత్యాచార కేసుల్లో నిందితులపై చర్యల విషయంలో వివక్ష కనిపిస్తోందని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారని కేటీఆర్ తెలిపారు. ఆ ప్రశ్నలకు అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దేశం కోసం, ధర్మం కోసం పనిచేస్తున్నామని చెప్పుకునే వారు ముందుగా యువత ఆవేదనను అర్థం చేసుకోవాలని సూచించారు. దేశవ్యాప్తంగా నిరసన తెలుపుతున్న విద్యార్థుల స్వరాన్ని గౌరవించి వారి సమస్యలకు పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అవసరమైతే మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు కూడా విద్యార్థుల ఉద్యమానికి అండగా నిలుస్తారని కేటీఆర్ తెలిపారు. కరోనా సమయంలోనే పిల్లలే దేశ ముఖచిత్రాన్ని మార్చగల శక్తి అని కేసీఆర్ చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. దేశ అభివృద్ధిలో యువత, విద్యార్థుల పాత్ర అత్యంత కీలకమని, వారిలో ఉన్న శక్తి, సామర్థ్యాలను సరైన




దిశలో వినియోగిస్తే దేశం మరింత పురోగతి సాధిస్తుందని అన్నారు. విద్యార్థుల ఆకాంక్షలను గౌరవిస్తూ వారి భవిష్యత్తుకు భరోసా కల్పించే విధానాలను ప్రభుత్వాలు అమలు చేయాలని కేటీఆర్ కోరారు.

## హిమాచల్ ప్రదేశ్‌లో ఘోర ప్రమాదం..

**సుమోపై విరిగిపడ్డ కొండచరియలు**

**న్యూఢిల్లీ, జూలై 24:**
హిమాచల్ ప్రదేశ్‌లోని చంబా జిల్లా గిరిజన ప్రాంతం పాంగిలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. కిలాడ్-ఉదయ్‌పూర్ రహదారిపై కడు నాలా సమీపంలో వెళ్తున్న టాటా సుమో వాహనంపై అకస్మాత్తుగా కొండ చరియలు విరిగిపడ్డాయి. భారీగా మట్టితో వాహనం పూర్తిగా కూరుకుపోవడంతో అక్కడికక్కడే 13 మంది మృతి చెందారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, అధికారులు అప్రమత్తమై సహాయక చర్యలు ప్రారంభించారు. ఈ ప్రమాదంలో 13 మంది మృతి చెందినట్లు భర్మౌర్-పాంగా ఎమ్మెల్యే డాక్టర్ జనక్ రాజ్ ధ్రువీకరించారు. ఘటన అనంతరం జిల్లా యంత్రాంగం, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని రక్షణ చర్యలు చేపట్టాయి. వర్షాలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదాల నేపథ్యంలో పర్వత ప్రాంతాల్లో ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## విద్యా వ్యవస్థ సంక్షోభానికి ప్రధానే కారణం

**రాహుల్ గాంధీ ధ్వజం**



**న్యూఢిల్లీ, జూలై 24:**
ఢిల్లీలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన.. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. దేశ విద్యా వ్యవస్థ కుప్పకూలిపోవడానికి కేంద్ర విద్యాశాఖ మంత్రే ప్రధాన కారణమని ఆరోపించారు. విద్యార్థులు ఎదుర్కొం టున్న సమస్యలు, పరీక్షల నిర్వహణలో లోపాలు, విద్యా రంగంలో నెలకొన్న గందరగోళానికి ప్రభుత్వ వైఫల్యమే కారణమని విమర్శించారు. ఎంతోమంది విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటమాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మీరు ఇన్‌స్టాలో యాక్టివ్‌గా ఉంటున్నారా?

**కేబినెట్ మంత్రులకు ప్రధాని ప్రశ్న**



**న్యూఢిల్లీ, జూలై 24:**
యువతకు మరింతగా చేరువయ్యేందుకు కేంద్ర మంత్రులు ఇన్‌స్టాగ్రామ్ వంటి వేదికల్లో యాక్టివ్‌గా ఉండాలని ప్రధాని మోదీ పేర్కొన్నారు. శుక్రవారం కేబినెట్ సమావేశం సందర్భంగా మంత్రులకు ఈ మేరకు సూచించారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఎంత మంది యాక్టివ్‌గా ఉంటున్నారని ప్రధాని మోదీ మంత్రులను ప్రశ్నించారు. ప్రస్తుతం దేశంలో యువత ఎక్కువ సమయం సోషల్ మీడియాలోనే ఉంటున్నట్టు చెప్పారు. కాబట్టి ప్రభుత్వం సోషల్ మీడియా వేదికల్లో యువతకు దగ్గరయ్యేందుకు ప్రయత్నించాలని సూచించినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ప్రభుత్వ కార్యకలాపాలకు సంబంధించిన వివరాలను సోషల్ మీడియాలో పోస్టు చేసినంత మాత్రాన సరిపోదని ప్రధాని మంత్రులకు చెప్పినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. సోషల్ మీడియాలో నేరుగా యువతతో టచ్‌లో ఉండాలని ప్రధాని సూచించారు. యువతకు మరింత దగ్గర చేసే రీల్స్ వంటి క్రియేటివ్ కంటెంట్‌ను పోస్టు చేస్తూ ఉండాలని కూడా ప్రధాని సూచించినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.

# పిల్లలే ఆస్తి..

**ఇష్టపడి చదవాలి.. ఆడుతూపాడుతూ సాగాలి**

**ప్రభుత్వం వద్ద డబ్బులుండి కాదు..**

**మనసుండి 'తల్లికి వందనం' ఇస్తున్నాం**

**విద్యార్థులకు మార్కులు తగ్గితే లోకేశ్‌కీ తగ్గిస్తా**

**విద్యాశాఖ ఇచ్చేముందు బాగా ఆలోచించా**

**ఫలితాలుచూసి నేడు చాలా సంతోషిస్తున్నా**

**ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యలు**

**రంపచోడవరంలో మెగా పీటీఎం**

**లోకేశ్‌తో కలిసి తల్లిదండ్రులతో మాటామంతీ**

**రాష్ట్రవ్యాప్తంగా 71లక్షల మంది భాగస్వామ్యం**



రాజమహేంద్రవరం, జూలై 24

పిల్లలు భారం కాదని, భవిష్యత్తుకు వారే ఆస్తిపాస్తులని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 'తల్లికి వందనం' ప్రభుత్వం దగ్గర డబ్బులుండి కాదు.. మనసుండి ఇస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు మార్కులు తగ్గితే మంత్రి లోకేశ్‌కూ మార్కులు తగ్గిస్తానని చమత్కరించారు. ప్రభుత్వ బడులకు త్వరలో సోలార్ ప్యానెల్స్ ఉచితంగా ఇస్తామని చెప్పారు. పోలవరం జిల్లా రంపచోడవరంలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ (పీటీఎం) ఆత్మీయ సమావేశానికి సీఎం చంద్రబాబు, విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... తానెప్పుడూ ఉపాధ్యాయులకు సముచితమైన గౌరవం ఇచ్చానని తెలిపారు. "మీ అమ్మ నాన్న ఎంత ఆస్తి ఇచ్చారనేది కాదు ముఖ్యం. చదువే మీకు ఆస్తి. చదువుకుంటే ప్రపంచంలో ఎక్కడైనా రాణిస్తారు. మీరు ఇష్టపడి చదివితే కష్టమనేది లేదు. ఆడుతూ పాడుతూ చదువుకోండి. 5, 10 ఏళ్లు మీరు కష్టపడితే శాశ్వతంగా సుఖపడతారు. మీ తల్లిదండ్రులూ గర్వపడతారు." అంటూ విద్యార్థులను సీఎం ఉత్సాహపరిచారు. ప్రపంచంలో ఉండే టెక్నాలజీలన్నీ తీసుకొస్తున్నామని, డేటా సెంటర్లు వస్తున్నాయని వివరించారు. ఇంకా ఆయన ఏమన్నారంటే..

### ఆదివాసీలకు అండగా..

"హైస్కూల్స్ నుంచి ఏఐ నేర్పిస్తాం. క్వాంటం కంప్యూటర్ వస్తుంది. మూడు నెలలల్లోపు ప్రతి ఇంటికీ ఫోన్ ఉండాలని, వైఫై ఉండాలని ఇక్కడి కలెక్టర్‌కు ఆదేశాలు ఇచ్చాను. దానివల్ల మీరెవ్వరూ ఎక్కడికో పోయే పనిలేదు. అకౌంట్లో పడిన డబ్బుల సమాచారం తెలుసుకోవచ్చు. త్వరలోనే టీచర్లకు సమానంగా ఏఐ ట్యూటర్లను తీసుకొస్తాం. 2000లో, జీవో 3 తీసుకొచ్చి స్థానిక గిరిజనులకే ఉద్యోగాలు ఇవ్వాలని అనుకుంటే 2020లో సుప్రీంకోర్టు దానిని రద్దు చేసే పరిస్థితిని గత ప్రభుత్వం తెచ్చింది. దానిపైన కూడా చర్చిస్తున్నాం. ప్రభుత్వం గిరిజనులకు అండగా ఉంటుంది. ఇక్కడి పిల్లలను వచ్చే 20 ఏళ్లలో ప్రపంచాన్ని శాసించే శక్తివంతమైన జాతిగా తయారు చేసే బాధ్యత తీసుకుంటా."

### చెడును ఖండిస్తేనే జీవితంలో వెలుగు

"రాజకీయ నాయకులుగానీ, అధికార యంత్రాంగంగానీ... ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ఊరుకోను. వారి పట్ల గట్టిగా ఉంటాను. ఒక దళిత డ్రైవర్‌ను చంపి గత ప్రభుత్వంలో డోర్ డెలివరీ చేశారు. అలాంటి నేతలూ, పార్టీలనూ నాడు చూశాం. చెడును ఖండించాలి. మంచిని ప్రోత్సహించాలి. అప్పుడే జీవితాల్లోకి వెలుగు వస్తుంది."

### బాధ్యత తల్లులదేనా.. తండ్రులెక్కడ?

"రంపచోడవరం కొత్తగా జిల్లాగా ఏర్పడిన తర్వాత మొదటిగా వచ్చాను. మీ ఉత్సాహం చూస్తుంటే నా ఆనందానికి హద్దులే లేవు. నేను కూడా ఈరోజు టీచర్‌నయ్యాను. నేర్చుకోవడానికి విద్యార్థిని అయ్యాను. తల్లిదండ్రులకు చెప్పడానికి మెంటర్‌గా తయారయ్యాను. ఇవి వినూత్నమైన అనుభవాలు. ఇక్కడున్న తల్లిదండ్రుల అందరి దగ్గరా ఫోన్లు ఉన్నాయి. మెసేజ్‌లు కూడా పంపిస్తున్నాం. తల్లిదండ్రులిద్దరినీ అడుగుతున్నాం. తల్లిని అడిగితే తండ్రులు తప్పించుకుంటున్నారు. పిల్లలను పెంచే బాధ్యత తల్లిది, తండ్రిది కూడా. పిల్లల పెంపకం ఇద్దరూ సమానంగా చూసుకోవాలి. సభలో తల్లులకంటే తండ్రులు తక్కువగా ఉన్నారు. ఇంకోసారి నేను వచ్చినప్పుడు తండ్రులు హాజరు ఇలాగే ఉంటే మీకు (స్కూలు యాజమాన్యం) తప్పకుండా ఫైన్ వేస్తా. పనిష్మెంట్ ఇస్తా (నవ్వుతూ)."

### అందరికీ ఫోన్లు ఉండాలని ఆదేశించా..

"అందరికీ ఫోన్లు ఉన్నాయా? అందరూ చెక్ చేసుకున్నారా? ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ డబ్బులు (తల్లికి వందనం) పడ్డాయా? పడ్డాయి అంటే గట్టిగా చప్పట్లు కొట్టి రంపచోడవరం మొత్తం వినిపించేలా చేయండి. ఈరోజు నాక్కూడా ఒక నమ్మకం వచ్చింది. తప్పకుండా విద్యావ్యవస్థలో మార్పులు ప్రారంభమయ్యాయి. తప్పకుండా దీనిని ముందుకు తీసుకుపోతాం."

### రెండేళ్లలోనే మార్పు కనిపిస్తోంది

"రోజురోజుకూ ప్రభుత్వ పాఠశాలలు బలహీనపడటం గతంలో చూశాం. అలాంటిది రెండేళ్లలోనే మార్పును చూపించాం. ఒక లక్షా 10 వేల మంది ప్రైవేట్ నుంచి గవర్నమెంట్ స్కూళ్లకు మారారు. ప్రభుత్వ బడుల్లో చేరతామంటే కొన్ని ప్రైవేటు స్కూళ్లు టీసీలు కూడా ఇవ్వడం లేదని నాకు ఫిర్యాదులు వస్తున్నా యి. ఆ స్థాయిలో ప్రభుత్వ బడులు మెరుగుపడ్డాయి. చదువు మన జీవితాలు మారుస్తుందనేందుకు రాష్ట్రపతి ద్రౌపదిముర్మునే నిదర్శనం."

### మీ పిల్లల బాధ్యత తీసుకుంటా

"ఈరోజు జనాభా తగ్గిపోతోంది. చాలామందిని అడిగితే... ఎక్కువ పిల్లలు ఉంటే వారిని ఎట్లా పెంచాలని అడుగుతున్నారు. దీనిపై ప్రభుత్వం కూడా బాధ్యత తీసుకుని ఎవరైనా పిల్లలు ఉంటే అంగన్వాడీకి పంపిస్తాం. 12వ తరగతి వరకూ మీకందరికీ నాణ్యమైన చదువు ఇప్పించడమే కాకుండా సంవత్సరానికి 13 వేలు మీ ఖాతాకు వేస్తాం. మేం సూపర్ 6 ఇచ్చాం. మొదటి తేదీనే పింఛన్లు ఇస్తున్నాం. ఆడబిడ్డలకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించాం. దీపం కింద 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఉచితంగా ఇస్తాం మీరందరూ ఇంటిపై సోలార్ పెట్టుకోండి. ఈరోజు పీ4 తీసుకొచ్చాం"

### మీ చెంతకే టెక్నాలజీ తెస్తున్నాం

"పది లక్షల కోట్ల రూపాయల అప్పులతో పాలన ప్రారంభించాం. వడ్డీ కూడా 13, 14 శాతం. వైసీపీ హయాంలో ప్రభుత్వ ఆస్తులనూ తాకట్టు పెట్టారు. ప్రభుత్వ ఆస్తులు తాకట్టు నుంచి వదలించి 13 శాతం ఉండే వడ్డీని 9, 8.5, 8కి కూడా తీసుకొచ్చే పరిస్థితికి వచ్చాం. ఇప్పుడిప్పుడు జీతాలు సకాలంలో ఇచ్చే పరిస్థితికి వస్తున్నాం. సంక్షేమ కార్యక్రమాలను, అభివృద్ధి కార్యక్రమాలను బ్యాలెన్స్ చేసు ?తన్నాం. రాష్ట్రంలో రూ.22 లక్షల కోట్లు పెట్టుబడులు వస్తున్నాయి. మీరు ఎక్కడికో పోయే పనిలేదు. ఇక్కడికే విశాఖపట్నం డేటా సెంటర్లు, ఏఐ వస్తున్నాయి. భోగాపురం ఎయిర్‌పోర్టుకు అల్లూరి సీతారామ రాజు పేరు పెట్టాం. చాలామంది 60 ఏళ్లు వస్తే ఇంట్లో పడుకుంటారు. కానీ, నేను 76 ఏళ్లు పూర్తయినా పడుకునే సమయం తప్ప ఎప్పుడూ పనిచేస్తూ ఉంటా. నాది రేపటి ఆలోచన. ఒక పక్క సంపద సృష్టిస్తున్నాం. ఆదాయాన్ని పెంచే మార్గాలు అనేషిస్తున్నాం." అని చంద్రబాబు తెలిపారు.

### రాష్ట్రవ్యాప్తంగా...

మెగా పేరెంట్- టీచర్స్ సమావేశాల్లో విద్యార్థులు, తల్లిదండ్రులు, దాతలు, ఇతరులు కలిపి 71లక్షల మందికిపైగా పాల్గొన్నారని సమగ్రశిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 44,076 పాఠశాలల్లో సమావేశాలు జరిగాయన్నారు.

# నీట్ అంశంపై కేంద్రంతో సీజేపీ చర్చలు

**- మూడు ప్రధాన డిమాండ్లు వినిపించిన ప్రతినిధులు - ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై సమయం కోరినట్లు వెల్లడి**

**న్యూఢిల్లీ, జూలై 24:**

నీట్ ప్రశ్నపత్రం లీకేజీ అంశంపై సీజేపీ ప్రతినిధులతో కేంద్ర ప్రభుత్వం శుక్రవారం చర్చలు జరిపింది. ఢిల్లీలోని విఠల్ పటేల్ హౌస్‌లో జరిగిన ఈ సమావేశంలో కేంద్రం తరఫున మంత్రులు జె.పి. నడ్డా, జితేంద్ర సింగ్ పాల్గొనగా, సీజేపీ తరఫున అధికార ప్రతినిధి సౌరవ్ దాస్, జాతీయ అధికార ప్రతినిధి అశుతోష్ రాంకా హాజరయ్యారు. దాదాపు రెండు గంటల పాటు జరిగిన సమావేశంలో నీట్ అంశానికి సంబంధించిన పలు విషయాలపై చర్చించినట్లు సీజేపీ ప్రతినిధులు తెలిపారు. సమావేశంలో మూడు ప్రధాన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం ముందు ఉంచినట్లు సీజేపీ ప్రతినిధులు మీడియాకు వెల్లడించారు. ఇటీవల జరిగిన ఆందోళనల్లో పాల్గొన్న వారిపై ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోకూడదని, నీట్ ప్రశ్నపత్రం లీకేజీ కారణంగా ఆత్మహత్య చేసుకున్న వారి కుటుంబాలకు పరిహారం అందించాలని కోరినట్లు తెలిపారు.

ఈ రెండు డిమాండ్లకు కేంద్రం సానుకూలంగా స్పందించిందని వారు పేర్కొన్నారు. మరో ప్రధాన డిమాండ్ అయిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అంశంపై కేంద్రం ఒక రోజు సమయం కోరినట్లు సీజేపీ ప్రతినిధులు తెలిపారు. ఈ అంశంపై శనివారం చర్చించి నిర్ణయం తెలియజేస్తామని కేంద్ర ప్రతినిధులు చెప్పినట్లు వారు పేర్కొన్నారు. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉందని తెలిపారు. నీట్ పరీక్షల నిర్వహణలో పారదర్శకత పెంపు, ప్రశ్నపత్రాల లీకేజీని అరికట్టేందుకు ఐదు సూచనలను కూడా కేంద్రం దృష్టికి తీసుకెళ్లినట్లు సీజేపీ ప్రతినిధులు వెల్లడించారు. పరీక్షల



నిర్వహణలో లోపాలు పునరావృతం కాకుండా సమర్థమైన చర్యలు తీసుకోవాలని వారు కోరినట్లు తెలిపారు. శనివారం మరో విడత చర్చలు నిర్వహించనున్నట్లు కేంద్ర మంత్రి జె.పి. నడ్డా వెల్లడించినట్లు సీజేపీ ప్రతినిధులు తెలిపారు.

తమ అన్ని డిమాండ్లు నెరవేరే వరకు ఆందోళన కొనసాగు తుందని వారు స్పష్టం చేశారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అంశంపై కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. కేంద్ర ప్రభుత్వం ఈ అంశంపై అధికారికంగా ఎలాంటి నిర్ణయాన్ని ఇప్పటివరకు ప్రకటిం చలేదు. శనివారం జరగనున్న చర్చలు, అనంతరం వెలువడే అధికారిక ప్రకటనతో తదుపరి పరిణామాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## డ్రగ్స్‌తో రెండోసారి..

(మొదటిపేజీ తరువాయి)

రెండో సారి డ్రగ్స్‌తో పట్టుబడితే మాత్రం కఠినంగా శిక్షించే అవకాశాన్ని పరిశీలించాలని కోరారు. డ్రగ్స్ విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరించేందుకు అవసరమైతే చట్టాన్ని రూపొందించేందుకు అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈగల్ ఫోర్స్ చేపట్టిన ఆపరేషన్ల వివరాలను సీఎంకు పోలీసు ఉన్నతాధికారులు వివరించారు. ఇది కేవలం ఈగల్ ఫోర్స్ బాధ్యత మాత్రమే కాదని, ప్రతీ పోలీసు అధికారి ఈ విషయంలో బాధ్యతగా వ్యవహరించాలని సీఎం ఆదేశించారు. ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు భద్రత పర్యవేక్షణకు ప్రత్యేక బ్యూరోను ఏర్పాటు చేయాలని సీఎం చెప్పారు. రెండు మూడు నెలలకు ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించాలని సూచించారు. ట్రాఫిక్ విషయంలో నిబంధనల కంటే క్రమబద్ధీకరణకు అత్యంత ప్రాధాన్యంఇవ్వాలని చెప్పారు. ఔటర్ రింగ్‌రోడ్డుపై ప్రమాదాలు జరగకుండా నియంత్రణ చర్యలు చేపట్టాలని, ఎక్కడిపడితే అక్కడ వాహనాలు నిలపకుండా నిరంతర పర్యవేక్షణ చేస్తుండాలని ఆదేశించారు. హైదరాబాద్‌లో సిగ్నల్ ఫ్రీ వ్యవస్థను తీసుకుని వచ్చేందుకు అవసరమైన చోట అండర్‌ప్ష?సలు, ఎలివేటెడ్ కారిడార్‌లను నిర్మించాలని, సాధ్యమైనంత వరకు సిగ్నల్స్ వద్ద వాహనాలు కదులుతూ ఉండేలా చూడాలని సీఎం చెప్పారు.

## రాజ్యసభ ముందుకు 'వందేమాతరం' బిల్లు

**న్యూఢిల్లీ, జూలై 24 :** జాతీయ గీతం 'జనగణమన..' స్థాయిలో వందేమాతరం గేయానికి చట్టపరమైన రక్షణలు కల్పించే దిశగా కేంద్రం కీలక అడుగు వేసింది. హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ నేడు రాజ్యసభలో వందేమాతరం బిల్లును ప్రవేశపెట్టారు. వందేమాతరం గేయాన్ని అవమానిస్తే జైలు శిక్ష పడేలా బిల్లులో నిబంధనలు పొందుపరిచారు. అయితే, ఈ బిల్లుపై విపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేయడంతో సభ సోమవారానికి వాయిదా పడింది. వందేమాతరం గేయం ఆలాపనను కావాలని అడ్డుకున్నా, గేయం ఆలాపన జరుగుతున్న సమయంలో ఇబ్బందులు కలిగించినా నేరం గా పరిగణించేలా ప్రివెన్షన్ ఆఫ్ ఇన్‌సల్ట్స్ టూ నేషనల్ ఆనర్ 1971 చట్టానికి కేంద్రం తాజా బిల్లులో మార్పులు ప్రతిపాదించింది.

## నీట్ పేపర్ లీక్‌పై ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు: బండి సంజయ్

**హైదరాబాద్, జులై 24:**

నీట్ పేపర్ లీక్ వ్యవహారం లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు, తల్లిదండ్రుల భావోద్వేగాలతో ముడిపడిన అంశమని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. అందుకే ఈ విషయంలో అందరికంటే ప్రధాని మోదీ ఎక్కువగా బాధపడుతున్నారని చెప్పారు. శుక్రవారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. పేపర్ లీక్ చేసిన నిందితులకు కఠిన శిక్ష పడేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. సీబీఐ ఇప్పటికే 11 మంది ఫ్యాకల్టీతో సహా 17 మందిని అరెస్ట్ చేశారని వివరించారు. విద్యార్థుల ఆందోళనను తాము అర్థం చేసుకున్నామని పేర్కొన్నారు. దీనిపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధరేంద్ర ప్రదాన్ క్షమాపణలు చెప్పారని అన్నారు. విద్యార్థుల విద్యా సంవత్సరం నష్టపోకుండా 40 రోజుల్లోనే నీట్ పరీక్షలు మళ్లీ నిర్వహించి.. వాటి ఫలితాలు కూడా ప్రకటించారని వివరించారు. అయితే మొన్నటి ఢిల్లీలో జరిగిన ఆందోళనల్లో విద్యార్థుల ముసుగులో మతతత్వ, కమ్యూనిస్ట్ శక్తులు అరాచకం సృష్టించాయని విమర్శించారు. అలాగే పార్లమెంట్‌పై దాడి చేసేందుకు కుట్ర కూడా చేశారని మండిపడ్డారు. అందులో భాగంగానే దేశ వ్యతిరేక నినాదాలు చేశారని ఆరోపించారు. పోలీసులు, జర్నలిస్టులపై దాడులతో పాటు అసభ్యంగా ప్రవర్తించారని వివరించారు. పోలీసుల తలలు పగిలినా ఎక్కడా ఫైరింగ్ చేయలేదని గుర్తు చేశారు. ఈ సమయంలో 118 మంది పోలీసులకు తీవ్ర గాయాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. విధి లేని పరిస్థితుల్లో అరాచక శక్తులపై తప్పనిసరిగా పోలీసులు లాఠీఛార్జ్ చేయాల్సి వచ్చిందని వివరించారు. పాకిస్థాన్ నుంచి సోషల్ మీడియా ద్వారా విష ప్రచారం చేస్తూ ఉద్రిక్తతలు సృష్టిస్తున్నారని అన్నారు. అందుకే ఆ దేశానికి చెందిన 480 సోషల్ మీడియా అకౌంట్లను కేంద్రం బ్లాక్ చేసిందని చెప్పారు. ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులను కోరుతున్నానని తెలిపారు. నీట్‌కు, ఆర్టికల్ 370 రద్దుకు సంబంధం ఏమిటి? నీట్‌కు, ఆజాద్ కాశ్మీర్‌కు సంబంధం ఏమిటి? నీట్‌కు బంగ్లాదేశ్, పాకిస్థాన్, నేపాల్, శ్రీలంకకు సంబంధం ఏమిటి? నీట్‌కు సనాతన ధర్మానికి, రాముడికి, సీతమ్మకు సంబంధమేమిటి? అని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ సందేహం వ్యక్తం చేశారు. విద్యార్థులెవరూ దేశ ద్రోహ నినాదాలు చేయబోరని పేర్కొన్నారు. డాక్టర్ కావాలనుకునే విద్యార్థులెవరూ రాళ్లు విసరరని పేర్కొన్నారు. లాఠీలు పట్టుకోరని, మహిళలపై అసభ్యంగా ప్రవర్తించరని అన్నారు. పార్లమెంట్‌లో ఎందుకు చర్చలకు సిద్ధంగా లేరంటూ విపక్షాలను ఆయన సూటిగా ప్రశ్నించారు. చర్చలతో రాద్ధాంతాలు చేసి రాజకీయం చేయడమే వాళ్ల లక్ష్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీట్ పేపర్ లీకై రెండు నెలలు దాటినా కాంగ్రెస్, ప్రతిపక్షాలు ఏనాడూ దీనిపై పెదవి విప్పలేదని చెప్పారు.కాక్రోచ్ పార్టీ ధర్నాలతో మొన్న సడెన్‌గా ప్రధాని నివాసాన్ని ముట్టడించేందుకు కాంగ్రెస్ కుట్ర చేసిందని ఆరోపించారు. నీట్ సమస్య పరిష్కారం, విద్యార్థుల భవిష్యత్తుపై ఇండియా కూటమికి ఆలోచనే లేదని చెప్పుకొచ్చారు. మోదీని దించి కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌ను ప్రధానిని చేయడమే వాళ్ల ఏకైక లక్ష్యమని అన్నారు. అందుకోసమే ప్రధాని, హోం, విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారని పేర్కొన్నారు. అయినా కాంగ్రెస్ చేస్తే సంసారం...ఇతరులు చేస్తే వ్యభిచారమా? అని విపక్ష తీరు పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పంజాబ్‌లో ఆప్ ప్రభుత్వ హయాంలో ప్లస్ 2 పేపర్ లీకైతే కేజ్రీవాల్ సారీ చెప్పారా? సీఎంతో రాజీనామా చేయించారా? అని ఆ పార్టీ నేతలను ప్రశ్నించారు. కర్నాటకలో టెన్త్ క్లాస్, పీయూసీ పేపర్ లీకైతే సీఎంతో, విద్యాశాఖ మంత్రితో రాజీనామా చేయించారా? అని కాంగ్రెస్ నేతలను ఆయన నిలదీశారు. ఉత్తరప్రదేశ్‌లో ములాయం సింగ్, అఖిలేష్ యాదవ్ ప్రభుత్వ హయాంతో ఎన్నోసార్లు పేపర్ లీక్ అయ్యాయని గుర్తు చేశారు. మరి వారు రాజీనామా ఎందుకు చేయలేదంటూ విపక్షాలను బల్లగుద్ది ప్రశ్నించారు. పశ్చిమ బెంగాల్‌లో టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ పేపర్ లీకైతే నాటి సీఎం మమతా బెనర్జీ రాజీనామా చేశారా? అని ప్రశ్నించారు. కేరళలో ఎల్‌డీఎఫ్ పాలనలో స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల్లో అవకతవకలు జరిగితే విజయన్ ఎందుకు సీఎం పదవికి రాజీనామా చేయలేదని అన్నారు.

# బిఎస్ఎన్ఎల్ లో 'సలీం' ఎవరు?

**కేబుల్ తరలింపు వ్యవహారంలో కీలకంగా మారిన పేరు!**

**కేబుల్ తీసుకెళ్లిన యువకులు సలీం పేరు ఎందుకు ప్రస్తావించారు?**

**'రవి సర్‌కు అన్నీ తెలుసు' అంటూ వారు చేసిన వ్యాఖ్యల వెనుక అసలు కథేంటి?**

**స్క్రాప్ దందా నిర్వాహకులతో సలీంకు ఉన్న సంబంధం ఏమిటి?**

**గతంలో మాయమైన తొమ్మిది బ్యాటరీల వ్యవహారంలోనూ సలీం పాత్ర ఉందా?**

**మంచిర్యాల,జూలై 24,(మన సమాజం):**
జిల్లా కేంద్రంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం నుంచి విలువైన కేబుల్స్ తరలింపు వ్యవహారంపై వస్తున్న ఆరోపణలు రోజుకో కొత్త మలుపు తిరుగుతున్నాయి. తాజాగా కేబుల్స్ తరలిస్తున్న యువకులు 'సలీం' అనే వ్యక్తి పేరును ప్రస్తావించినట్లు సమాచారం. దీంతో అసలు మంచిర్యాల బిఎస్ఎన్ఎల్ లో ఈ సలీం ఎవరు? ఆయనకు కేబుల్స్ తరలింపు వ్యవహారంతో సంబంధం ఏమిటి? కేబుల్స్ తీసుకెళ్లిన యువకులు సలీం పేరును ఎందుకు ప్రస్తావించారు? అనే ప్రశ్నలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.

మరోవైపు 'రవి సర్‌కు అన్ని విషయాలు తెలుసు' అంటూ కేబుల్స్ తీసుకెళ్లిన యువకులు చెప్పినట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఈ వ్యవహారంలో రవి పాత్ర ఏమిటి? రోడ్డు వెడల్పులో తవ్విన కేబుల్స్ ఎక్కడికి తరలించబడ్డాయి, యువకులు ఇద్దరు సలీం,రవి అనే ఇద్దరి అనుమతితో తీసుకెళ్లారా అనే అనుమానాలువ్యక్తమవుతున్నాయి. అలాగే బిఎస్ఎన్ఎల్ కు సంబంధించిన పాత సామగ్రిని స్క్రాప్‌గా తరలించే వ్యవహారంలో సలీంకు ఏమైనా సంబంధాలు ఉన్నాయా? స్క్రాప్ దందా నిర్వాహకులతో ఆయనకు ఉన్న పరిచయం ఏమిటి? అనే అంశాలపై కూడా అధికారులు విచారణ జరపాల్సిన అవసరం ఉందనే డిమాండ్ వినిపిస్తోంది.

ఇదిలా ఉండగా గతంలో బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో తొమ్మిది బ్యాటరీలు మాయమైన వ్యవహారం కూడా ఇప్పుడు తెరపైకి వస్తోంది. ఆ తొమ్మిది బ్యాటరీలకు సంబంధించి అప్పట్లో ఏం జరిగింది? అవి ఎక్కడికి వెళ్లాయి? పోలీసులకు ఫిర్యాదు చేశారా? కేసు నమోదైందా? ఆ వ్యవహారంలో




సలీం పాత్ర ఏమైనా ఉందా? అనే ప్రశ్నలు తాజాగా వినిపిస్తున్నాయి. సలీం ఎవరు? కేబుల్స్ తరలింపు వెనుక అసలు వ్యక్తులు ఎవరు? రవి పాత్ర ఏమిటి? తొమ్మిది బ్యాటరీల వ్యవహారం ఏమైంది? అనే ప్రశ్నలకు బిఎస్ఎన్ఎల్ ఉన్నతాధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర విచారణ జరిగితేనే అసలు నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

**మంచిర్యాల బిఎస్ఎన్ఎల్ బాగోతంపై "మన సమాజం"లో వరుస కథనాలు..**

# వేంపేట్ గ్రామంలో మహిళా గ్రామసభ ఘనంగా నిర్వహణ

**మహిళా సాధికారత, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించిన సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్**



**మెట్‌పల్లి రూలర్ జులై 24**
జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలంలోని వేంపేట్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈరోజు మహిళా గ్రామసభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్ అధ్యక్షత వహించగా, పంచాయతీ కార్యదర్శి పాకాల రాజు, ఉపసర్పంచ్ అల్లూరి సురేందర్, వార్డు సభ్యులు చంద్రచారి దశకంఠరాజు, నల్ల రాజశేఖర్, గోరుమంతుల రఘు, శ్రీరాముల పద్మ, బక్కి సోని, బీర్కుల మౌనిక, మహిళా సంఘాల సీసీ సురేఖ, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, మహిళా సంఘాల అధ్యక్షులు మరియు గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని, మహిళా సాధికారతే సమాజ అభివృద్ధికి బలమైన పునాది అని అన్నారు. ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళా సంఘాల ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవడం, పొదుపు అలవాటు పెంచుకోవడం, కుటుంబ ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. అలాగే మహిళల ఆరోగ్యం, బాలికల విద్య, పోషకాహారం, పరిశుభ్రత, మహిళల భద్రత వంటి అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామ మహిళల సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారానికి గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం మహిళలు తమ అభిప్రాయాలు, సమస్యలు గ్రామసభలో వివరించగా, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని సర్పంచ్ తెలిపారు.

## మధ్యాహ్నం భోజన ఏజెన్సీ కార్మికులకు గుడ్లను

# ప్రభుత్వమే సరఫరా చేయాలి : సిఐటియు



**నిజామాబాద్, జూలై 24**
నిజామాబాద్ జిల్లా. ఈరోజు మధ్యాహ్న భోజన ఏజెన్సీ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్లో డిఆర్ఓ గారికి కార్మికుల సమస్యలపై వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ రమేష్ బాబు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులకు ప్రభుత్వం గుడ్డుకు ఆరు రూపాయలను ఇస్తున్నప్పటికీ బయట గుడ్లు 8 రూపాయల నుండి తొమ్మిది రూపాయలకు అమ్ముతున్నారని దీని మూలంగా ప్రతి విద్యార్థికి అదనంగా కార్మికులు మూడు రూపాయల వరకు తమ సొంత డబ్బులు ఖర్చు పెట్టాల్సి వస్తుందని వారానికి మూడు రోజులు గుడ్లు పెట్టడానికి కార్మికులు అప్పులు చేయాల్సి వస్తుందని అందువల్ల కార్మికులు తీవ్ర అప్పుల పాలవుతున్నారని కాబట్టి ప్రభుత్వమే మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు గుడ్లను సరఫరా చేయాలని లేని ఎడల గుడ్ల ధరనైన పెంచాలని అప్పటివరకు వారానికి ఒక గుడ్డు అరటిపండు ఇచ్చే విధంగా అనుమతించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా కొన్ని మండలాల్లో బకాయిలను పూర్తిగా చెల్లించలేదని వాటిని వెంటనే చెల్లించాలని ,మెనూ ధరలను పెంచాలని ఆయన కోరారు. అదేవిధంగా కార్మికులకు కనీస వేతనం నెలకు 26,000 ఇవ్వాలని గత ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులకు వేతనాలు పెంచుతామని హామీ ఇవ్వటం జరిగిందని అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు దాటిన ప్పటికీ కార్మికులకు కేవలం 2000 రూపాయల వేతన మీ చెల్లించటంతో అవి ఏమాత్రం సరిపోక పోగా అప్పుల పాలవుతున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం ఇటీవల మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించటానికి ఆలోచిస్తున్నదని ఇది సరైనది కాదని కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధిని చూపించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మిక సంఘం సిఐటియు జిల్లా అధ్యక్షురాలు చామంతి లక్ష్మి జిల్లా నాయకులు హరిశంకర్, సుజాత, పర్వవ ,సావిత్రి ,గిరీష్, శ్రీనివాస్, తదితరులతో పాటు ఆయా మండలాల కార్మికులు పాల్గొన్నారు. అంతకు ముందు కలెక్టరేట్ వద్ద ధర్నా చేసి తమ నిరసనను వ్యక్తం చేయడం జరిగింది.



## సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు

**చైర్మెన్ గోడిసేల సంధ్యారాణి-రాజారమేష్**



**రామకృష్ణాపూర్, జూలై 24, (మన సమాజం):**
వర్షాకాలంలో మున్సిపాలిటీ పరిధిలో తలెత్తుతున్న సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ గొడిసెల సంధ్యారాణి–రాజారమేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. 17, 18 వ వార్డులలో ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపే దిశలో కమిషనర్ మురళికృష్ణ తో కలిసి శుక్రవారం ఆయా కాలనిలో పర్యటించారు. అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీలు, కాలువలు, రోడ్లు,పేరుకుపోయినా చేత్తా చెదారాన్ని తొలగించి ప్రజలు సీజనల్ వ్యాదుల బారిన పడకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకి సూచించారు. కమిషనర్ మురళికృష్ణ మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా అన్ని వార్డులలో సానిటరీ, పారిశుద్ధ పనులను కొనసాగించి ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పల్లె శ్రీదేవి–రాజు, మాజీ కౌన్సిలర్ రామిడి ఉమాదేవి, లక్ష్మీకాంత్, పుష్ప, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో దరఖాస్తుల ఆహ్వానం

**మన సమాజం/చెన్నూరు:**
చెన్నూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026–27 విద్యా సంవత్సరానికి గాను అతిథి అధ్యాపకుల పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఏం.వి. పట్వర్ధన్ తెలిపారు. కామర్స్ లో ఒక పోస్టు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 25 శనివారం సాయంత్రం 4 గంటల లోపు చెన్నూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. మరిన్ని వివరాలకు డిగ్రీ కళాశాల కార్యాలయంలో సంప్రదించవచ్చు అని తెలిపారు.

## తెలంగాణ సోషల్ వెల్ఫేర్

# హాస్టల్ ఆకస్మిక తనిఖీ

**మెట్‌పల్లి జులై 24**
జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని అరపేట వద్ద గల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల మరియు జూనియర్ కళాశాల హాస్టల్‌ను జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బి.రాజగౌడ్‌లిమెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రిలి కౌన్సిలర్స్ సందర్శించారు. అక్కడ విద్యార్థినులకు అందిస్తున్న ఆహారాన్ని స్వయంగా పరిశీలించి, నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థినుల హాస్టల్‌లో వసతులు, విద్యాబోధన, అందుతున్న సౌకర్యాలపై విద్యార్థినులతో ముచ్చటించారు. విద్యార్థినులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీ నూనుగొండ నరేష్ 10 వార్డు శ్రీ గుడికందుల అజయ్ 13 వార్డుఅజీమ్ 21 వార్డుమున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ నాయకులు గజం రవి, అధికారులు సిబ్బంది మొ"వారు పాల్గొన్నారు.

## కోరుట్లలో మండల స్థాయి ప్రధానోపాధ్యాయుల సమావేశం

**ఉపాధ్యాయుల ముఖ హాజరు ఎఫ్ఆర్ఎస్ తప్పనిసరి**

**మండల విద్యాధికారి గంగుల నరేష్**

**కోరుట్ల, జులై 24**
కోరుట్ల మండలంలోని మండల వనరుల కేంద్రం ఎంఆర్సి లో మండల స్థాయి ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు కేజీబీవీలు మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో మండల విద్యాధికారి ఎంఈఓ గంగుల నరేష్ మాట్లాడుతూ ప్రతి మండలంలో ఉపాధ్యాయులు విద్యార్థుల ఒక హాజరును ఎఫర్స్ ను ప్రతిరోజు తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు అలాగే మధ్యాహ్న భోజన పథకం యాప్ లో విద్యార్థుల వివరాలను సక్రమంగా నమోదు చేయడంతో పాటు యూడైట్లో విద్యార్థులు ఉపాధ్యాయులు వివరాల నమోదు ప్రక్రియను పరిగెత్తిన పూర్తి చేయాలని ఆదేశించారు విద్యా సంవత్సరంలో విద్యార్థు నమోదు సంఖ్యను గణనీయంగా పెంచిన పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులను వద్లకొండ గంగాధర్ బాణావత్ రాజు జి సత్యనారాయణలను ఈ సందర్భంలో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు వి గంగాధర్ ఎస్ జోష్న భారీ సి ఆర్ సి వి గంగాధర్ మాన్విత జ్యోతి దేవేందర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో

# మల్యాలలో పాఠశాలలు బంద్

**మల్యాల, జూలై 24**
దేశవ్యాప్తంగా విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీస్తున్న నీట్ పరీక్ష అక్రమాలు, పేపర్ లీక్ ఆరోపణలు, విద్యార్థుల న్యాయమైన ఆందోళనలపై ఢిల్లీలో జరిగిన పోలీసు చర్యలకు నిరసనగా, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 24 జూలై 2026న నిర్వహిస్తున్న విద్యాసంస్థల బంద్ మల్యాల మండల కేంద్రంలో ఎన్ఎస్ యూఐ ,యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అన్ని విద్యాసంస్థలు మరియు కళాశాలలు విజయవంతంగా బంద్ చెయ్యడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మల్యాల మండల ఎన్ఎస్ యూఐ అధ్యక్షులు కోరేపు వెంకటేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శనిగారపు తిరుపతి, డీసీసీ ప్రధాన కార్యదర్శి నక్క అనిల్, కాంగ్రెస్ నాయకులు మిట్టి శ్రీనివాస్,తైదల గణేష్,ప్రకాష్ రెడ్డి,గుర్రం శ్రీకాంత్, పాల్గొన్నారు.

# కోర్టు వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేయొద్దు: సుప్రీం కోర్టు



**న్యూఢిల్లీ, జులై 24:**
కోర్టుల్లో విచారణలకు సంబంధించిన వీడియోలను సోషల్ మీడియాలో ఇష్టారీతిన షేర్ చేయడంపై సర్వోన్నత న్యాయస్థానం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇకపై కోర్టు అనుమతి లేకుండా ఈ వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేయడానికి వీల్లేదని స్పష్టం చేసింది. హైకోర్టుల రిజిస్ట్రార్ జనరల్ అనుమతులు, లేదా సుప్రీం కోర్టు సెక్రటరీ జనరల్ అనుమతి తీసుకున్నాకే వీటిని డిజిటల్ వేదికల్లో షేర్ లేదా మోనెటైజేషన్‌కు పెట్టుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. న్యూస్ రిపోర్టింగ్‌కు మాత్రం ఈ నిబంధన వర్తించదని వివరణ ఇచ్చింది. కోర్టు కార్యకలాపాల వీడియోలను సోషల్ మీడియాలో ఇష్టారీతిన షేర్ చేస్తున్నారంటూ ఓ జర్నలిస్టు దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ వీ మోహనల ధర్మాసనం ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. సోషల్ మీడియాలో ఇష్టారీతిన షేర్ చేస్తున్న కోర్టు వీడియోల కారణంగా న్యాయస్థానాల గౌరవ మర్యాదలకు భంగం కలిగే అవకాశం ఉందని పిటిషనర్ అన్నారు. కొన్ని రోజుల క్రితం న్యాయస్థానంలో ఒక లాయర్ తన చేతిలోని కాగితాలను గాల్లోకి విసిరిన వీడియోలు వైరల్‌గా మారాయని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ వ్యవహారమంతా ఒక జోక్‌గా మారిందని విచారం వ్యక్తం చేశారు.

లైవ్ స్ట్రీమింగ్‌తో పాటు ఇతర వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేయడంపై ఆంక్షలు విధించాలని కోరారు. ఈ అభ్యర్థనపై జస్టిస్ బాగ్చీ స్పందిస్తూ.. కోర్టులు 24 గంటలు నడిచే ఎంటర్‌టైన్‌మెంట్ ఛానల్స్ కావని వ్యాఖ్యానించారు. కోర్టు విచారణల లైవ్ స్ట్రీమింగ్‌లపై కూడా పరిమితులు ఉండాలని అన్నారు. కోర్టులేమీ లైవ్ ఎంటర్‌టైన్‌మెంట్ చానల్స్ కావని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లు, లైవ్ స్ట్రీమింగ్‌లకు సంబంధించి లింక్‌లను కూడా ఇష్టారీతిన షేర్ చేస్తున్నారని, వీటిపై కూడా పరిమితులు ఉండాలని జస్టిస్ బాగ్చీ అన్నారు. ఇందుకు సంబంధించి మెటా, ఎక్స్, ఇతర సోషల్ మీడియా వేదికలకు కూడా సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది.

# ఎల్ నినోతో తెలంగాణలో వర్షాభావం..

## రైతులకు సీఎస్ కీలక సూచన

**హైదరాబాద్, జులై 24:**
దేశంలో ఎల్ నినో ప్రభావం తీవ్రంగా ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు వెల్లడించారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఎల్ నినోపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. తెలంగాణలో 27 శాతం వర్షపాతం లోటు ఉందని వివరించారు. రాష్ట్రంలో కేవలం 7 జిల్లాల్లోనే సాధారణ వర్షపాతం నమోదు అయిందని తెలిపారు. 385 మండలాల్లో లోటు వర్షపాతం నమోదు అయినట్లు చెప్పారు. రైతులకు వాట్సాప్ ద్వారా వాతావరణ సమాచారం అందిస్తామని పేర్కొన్నారు. తాగు నీరు కోసం రిజర్వాయర్లలో నీటి నిల్వలకు ప్రాధాన్యం ఇస్న?న్నామని అన్నారు. వరి సాగుకు బదులు ప్రత్యామ్నాయ పంటలు వేయాలని రైతులకు సూచించారు. ప్రత్యామ్నాయ పంటలకు కనీస మద్దతు ధర (మీస్రా) ఉందని.. ఈ అంశంపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆయన ఆదేశించారు. రాష్ట్రంలో వరి సాగు ఇప్పటి వరకు 24 శాతం కంటే తక్కువ నమోదు అయిందని అన్నారు. సెప్టెంబరులోనూ తక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం వెల్లడించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సీజన్‌లో ఫామ్ పాండ్స్ నిర్మాణం విస్తృతంగా చేపట్టాల్సి ఉందన్నారు. ప్రతి 45 రోజులకు మండల స్థాయిలో సమీక్షా సమావేశాలు నిర్వహించాలని క్షేత్ర స్థాయిలోని అధికారులకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు స్పష్టం చేశారు.

# నీట్ పేపర్ లీక్‌పై ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు: బండి సంజయ్



హైదరాబాద్, జులై 24: నీట్ పేపర్ లీక్ వ్యవహారం లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు, తల్లిదండ్రుల భావోద్వేగాలతో ముడిపడిన అంశమని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. అందుకే ఈ విషయంలో అందరికంటే ప్రధాని మోదీ ఎక్కువగా బాధపడుతున్నారని చెప్పారు. శుక్రవారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. పేపర్ లీక్ చేసిన నిందితులకు కఠిన శిక్ష పడేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. సీబీఐ ఇప్పటికే 11 మంది ఫ్యాకల్టీతో సహా 17 మందిని అరెస్ట్ చేశారని వివరించారు. విద్యార్థుల ఆందోళనను తాము అర్థం చేసుకున్నామని పేర్కొన్నారు. దీనిపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధరేంద్ర ప్రదాన్ క్షమాపణలు చెప్పారని అన్నారు. విద్యార్థుల విద్యా సంవత్సరం నష్టపోకుండా 40 రోజుల్లోనే నీట్ పరీక్షలు మళ్లీ నిర్వహించి.. వాటి ఫలితాలు కూడా ప్రకటించారని వివరించారు. అయితే మొన్నటి ఢిల్లీలో జరిగిన ఆందోళనల్లో విద్యార్థుల ముసుగులో మతతత్వ, కమ్యూనిస్ట్ శక్తులు అరాచకం సృష్టించాయని విమర్శించారు. అలాగే పార్లమెంట్‌పై దాడి చేసేందుకు కుట్ర కూడా చేశారని మండిపడ్డారు. అందులో భాగంగానే దేశ వ్యతిరేక నినాదాలు చేశారని ఆరోపించారు. పోలీసులు, జర్నలిస్టులపై దాడులతో పాటు అసభ్యంగా ప్రవర్తించారని వివరించారు. పోలీసుల తలలు పగిలినా ఎక్కడా ఫైరింగ్ చేయలేదని గుర్తు చేశారు. ఈ సమయంలో 118 మంది పోలీసులకు తీవ్ర గాయాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. విధి లేని పరిస్థితుల్లో అరాచక శక్తులపై తప్పనిసరిగా పోలీసులు లాఠీఛార్జ్ చేయాల్సి వచ్చిందని వివరించారు. పాకిస్థాన్ నుంచి సోషల్ మీడియా ద్వారా విష ప్రచారం చేస్తూ ఉద్రిక్తతలు సృష్టిస్తున్నారని అన్నారు. అందుకే ఆ దేశానికి చెందిన 480 సోషల్ మీడియా అకౌంట్లను కేంద్రం బ్లాక్ చేసిందని చెప్పారు. ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులను కోరుతున్నానని తెలిపారు. నీట్‌కు, ఆర్టికల్ 370 రద్దుకు సంబంధం ఏమిటి? నీట్‌కు, ఆజాద్ కాశ్మీర్‌కు సంబంధం ఏమిటి? నీట్‌కు బంగ్లాదేశ్, పాకిస్థాన్, నేపాల్, శ్రీలంకకు సంబంధం ఏమిటి? నీట్‌కు సనాతన ధర్మానికి, రాముడికి, సీతమ్మకు సంబంధమేమిటి? అని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ సందేహం వ్యక్తం చేశారు. విద్యార్థులెవరూ దేశ ద్రోహ నినాదాలు చేయబోరని పేర్కొన్నారు. డాక్టర్ కావాలనుకునే విద్యార్థులెవరూ రాళ్లు విసరరని పేర్కొన్నారు. లాఠీలు పట్టుకోరని, మహిళలపై అసభ్యంగా ప్రవర్తించరని అన్నారు. పార్లమెంట్‌లో ఎందుకు చర్చలకు సిద్ధంగా లేరంటూ విపక్షాలను ఆయన సూటిగా ప్రశ్నించారు. చర్చలతో రాద్ధాంతాలు చేసి రాజకీయం చేయడమే వాళ్ల లక్ష్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీట్ పేపర్ లీకై రెండు నెలలు దాటినా కాంగ్రెస్, ప్రతిపక్షాలు ఏనాడూ దీనిపై పెదవి విప్పలేదని చెప్పారు.కాక్రోచ్ పార్టీ ధర్నాలతో మొన్న సడెన్‌గా ప్రధాని నివాసాన్ని ముట్టడించేందుకు కాంగ్రెస్ కుట్ర చేసిందని ఆరోపించారు. నీట్ సమస్య పరిష్కారం, విద్యార్థుల భవిష్యత్తుపై ఇండియా కూటమికి ఆలోచనే లేదని చెప్పుకొచ్చారు. మోదీని దించి కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌ను ప్రధానిని చేయడమే వాళ్ల ఏకైక లక్ష్యమని అన్నారు. అందుకోసమే ప్రధాని, హోం, విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారని పేర్కొన్నారు. అయినా కాంగ్రెస్ చేస్తే సంసారం...ఇతరులు చేస్తే వ్యభిచారమా? అని విపక్ష తీరు పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పంజాబ్‌లో ఆప్ ప్రభుత్వ హయాంలో ప్లస్ 2 పేపర్ లీకైతే కేజ్రీవాల్ సారీ చెప్పారా? సీఎంతో రాజీనామా చేయించారా ? అని ఆ పార్టీ నేతలను ప్రశ్నించారు. కర్నాటకలో టెన్త్ క్లాస్, పీయూసీ పేపర్ లీకైతే సీఎంతో, విద్యాశాఖ మంత్రితో రాజీనామా చేయించారా? అని కాంగ్రెస్ నేతలను ఆయన నిలదీశారు. ఉత్తరప్రదేశ్‌లో ములాయం సింగ్, అఖిలేష్ యాదవ్ ప్రభుత్వ హయాంతో ఎన్నోసార్లు పేపర్ లీక్ అయ్యాయని గుర్తు చేశారు. మరి వారు రాజీనామా ఎందుకు చేయలేదంటూ విపక్షాలను బల్లగుద్ది ప్రశ్నించారు. పశ్చిమ బెంగాల్‌లో టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ పేపర్ లీకైతే నాటి సీఎం మమతా బెనర్జీ రాజీనామా చేశారా? అని ప్రశ్నించారు. కేరళలో ఎల్‌డీఎఫ్ పాలనలో స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (గ్రూజ) పరీక్షల్లో భారీగా అవకతవకలు జరిగితే పినరయి విజయన్ ఎందుకు సీఎం పదవికి రాజీనామా చేయలేదని అన్నారు. కేసీఆర్ పాలనలో ప్రభుత్వం అంటేనే పేపర్ లీక్ ప్రభుత్వంగా మారిందని.. ఇది నిజం కాదా? అని ప్రశ్నించారు. ఆనాడు ఎంసెట్ పేపర్, టీఎస్పీఎస్సీ గ్రూప్ 1 పేపర్, ఎస్ఎస్‌సీ తెలుగు, హిందీ పేపర్లు లీకయ్యాయన్నారు. పరీక్షలంటే పేపర్లు అమ్ముకుని విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేశారంటూ బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. మరి ఆనాడు కేసీఆర్, కేటీఆర్ రాజీనామా చేశారా? అని నిలదీశారు. తాను గ్రూప్ -1 పేపర్ లీక్‌పై పోరాటం చేస్తుంటే ఏమైందో మీరంతా చూశారని చెప్పారు. టెన్త్ పేపర్ లీక్ చేస్తే వాడిని పట్టుకోకుండా తనపై కేసు పెట్టి అరెస్ట్ చేసి జైలుకు పంపారని గుర్తు చేసుకున్నారు. ఇన్ని తప్పిదాలు చేసిన బీఆర్ఎస్ నాయకులు సిగ్గు లేకుండా పేపర్ లీక్‌పై ధర్నా చేయడమా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్నా చౌక్‌ను ఎత్తేసినోడు ఈరోజు ధర్నాకు కూర్చుంటే ఇందిరా పార్క్, ఎన్టీఆర్ స్టేడియం నవ్వుతున్నయంటూ వ్యంగ్యంగా అన్నారు. కనీసం పుట్టినరోజు కూడా నిజాలు చెప్పలేదు.. నోరు తెరిస్తే పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నాడంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై బండి సంజయ్ మండిపడ్డారు. ట్విట్టర్ టిల్లు బినామీ సంస్థ గ్లోబరీనా నిర్వాకం వల్ల 27 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటే కనికరం లేకుండా వాళ్ల తల్లిదండ్రులపై లాఠీఛార్జ్ చేయించిన ఘటనలు మర్చిపోగలమా? అని పేర్కొన్నారు. మీ బినామీ సంస్థ వల్ల అంత మంది ఇంటర్ విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటే ఎందుకు రాజీనామా చేయలేదని బీఆర్ఎస్ అగ్రనేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. ఇదే విషయంపై కేటీఆర్‌ను నిలదీయండి.. అప్పుడైనా బుద్ధి వస్తుందంటూ జెన్ జీ తరం పిల్లలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచించారు.

# కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు..

## గుంతకల్లు-బళ్లారి 3, 4వ రైల్వే లైన్‌కు గ్రీన్ సిగ్నల్




**న్యూఢిల్లీ, జులై 24:**
ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను కేంద్ర రైల్వే, సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. కర్ణాటకలోని బళ్లారి - ఆంధ్రప్రదేశ్‌లోని గుంతకల్లు మధ్య మూడో, నాలుగో రైల్వే లైన్ల నిర్మాణానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. మొత్తం 46 కిలోమీటర్ల మార్గానికి రూ.1,264 కోట్లతో మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టును చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలకు ప్రయోజనం కలగనుందన్నారు. వేదావతి నదిపై 762 మీటర్ల పొడవైన మెగా రైల్వే వంతెనను నిర్మించనున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. అలాగే 7 ప్రధాన వంతెనలు, 52 చిన్న వంతెనలను కూడా నిర్మించనున్నట్లు చెప్పారు. రైల్వే మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టుకు అవసరమైన భూమిలో సుమారు 80 శాతం ఇప్పటికే అందుబాటులో ఉందని, మూడేళ్లలో పనులను పూర్తి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా 99 గ్రామాలకు రైల్వే అనుసంధానం లభిస్తుందని వెల్లడించారు. రైల్వే సామర్థ్యం పెంపు, రద్దీ తగ్గింపే ఈ ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశమని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. అలాగే, రూ.3,030 కోట్లతో 'భవ్య రసాయన' పథకానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.

# కాళేశ్వరంపై సమీక్ష.. నిపుణుల నివేదికలతోనే నిర్ణయం: మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్, జులై 24:**
కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టులపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. కాళేశ్వరం భవిష్యత్ నిర్వహణపై కేంద్ర జల్ శక్తి మంత్రిత్వ శాఖతో పాటు నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (చీఐూూ) నుంచి సాంకేతిక మార్గదర్శకాలు కోరాలని అధికారులను ఆదేశించారు. సెంట్రల్ వాటర్ కమిషన్, జియోఫిజికల్ రిపోర్ట్ కావిటీస్ నివేదికలను కేంద్రానికి పంపాలని సూచించారు. అన్ని నిర్ణయాలు అధికారిక రికార్డుల్లోనే ఉండేలా వెంటనే రెసిడెంట్ కమిషనర్ ద్వారా కేంద్రానికి లేఖ పంపాలని ఆదేశించారు. ఎన్‌డీఎస్ఏ సూచనల మేరకే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను ఫ్రీ-ఫ్లో మోడ్‌లో కొనసాగిస్తున్నామని అధికారులు వివరించారు. అన్నారం బ్యారేజీ ఫౌండేషన్‌లో కూడా కావిటీస్ గుర్తించబడటంతో ప్రస్తుతం అక్కడ నీటి నిల్వ సురక్షితం కాదని నిపుణులు అభిప్రాయపడ్డారు. మేడిగడ్డ పునరుద్ధరణ కాన్సెప్ట్ డిజైన్ ఆగస్టు చివరి నాటికి, వ్యయ అంచనాలు సెప్టెంబర్ మధ్య నాటికి సిద్ధమవుతాయని తెలిపారు. అన్నారం, సుందిళ్లపై అదనపు సాంకేతిక విశ్లేషణలు రెండు వారాల్లో పూర్తిచేసి టెక్నికల్ ఓవర్‌సైట్ కమిటీకి సమర్పించనున్నట్లు వెల్లడించారు. ప్రజల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# తుంగతుర్తి కాంగ్రెస్ నేతలకు క్షమాపణలు చెబుతున్నా: ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

**భువనగిరి, జులై 24:**



తనకు ఎవరితోనూ వ్యక్తిగత విభేదాలు లేవని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం భువనగిరిలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. తుంగతుర్తి కాంగ్రెస్ నేతలకు తాను క్షమాపణలు చెబుతున్నానని అన్నారు. ఎమ్మెల్యేగా సామేల్‌ను గౌరవిస్తాం.. ఆయన మాటలకు స్పందించ వద్దంటూ కార్యకర్తలకు సూచించారు. తప్పుడు వ్యక్తిని బరిలోకి దింపి గెలిపించానని ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎవరికీ వ్యతిరేకం కాదన్నారు. ఆయారాం గయారాంలకు తాను భయపడనని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చిన వాళ్లను గౌరవిస్తానని తెలిపారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి పార్టీ మారింది తాను ఒక్కడినే అని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఎమ్మెల్యే మందుల సామేల్‌పై తానెప్పుడు వ్యక్తిగతంగా మాట్లాడలేదన్నారు. రాష్ట్రంలో తాను అడిగింది రెండు సీట్లలో తుంగతుర్తి ఒకటిని చెప్పారు. మందుల సామేల్‌కు టికెట్ ఇప్పించి.. ఆయన గెలుపునకు సహకరించానని చెప్పారు. తన అభిమానుల మద్దతుతో గెలిచి.. నేడు తనపై విమర్శలు చేయడం ఎంత వరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో నిజమైన కార్యకర్తలను కాపాడుకోవడమే తన లక్ష్యమని తెలిపారు. వారి న్యాయం చేసేందుకు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, పార్టీ వ్యవహారాల బాధ్యురాలు మీనాక్షి నటరాజన్ చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కోరారు.